# మనం
# కరీంనగర్
జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్
సోమవారం | 20 | మార్చి | 2023 | పేజీలు : 6


## అకాల వర్షం...అపార నష్టం



చిగురుమామిడి, మార్చి 19,(మనం న్యూస్) : మండలంలో శనివారం రాత్రి ఈదురుగాలులతో కూడిన భారీ వర్షానికి రైతులు తీవ్రంగా నష్టపోయారు. మండలంలోని నవాబుపేట, సుందరగిరి, కొండాపూర్, పుల్లంపల్లి, చిగురుమామిడి, రేకొండ వివిధ గ్రామాల్లో వరి, మొక్కజొన్న పంటలు చేతికందే దశలో నేలవాటంతో రైతులు లబోదిబోమంటున్నారు. అకాల వర్షానికి వందలాది ఎకరాల్లో మొక్కజొన్న పంట నష్టం జరిగినట్లు రైతులు పేర్కొంట్నురు. ప్రభుత్వం తమను ఆర్థికంగా ఆదుకోవాలని రైతులు వేడుకుంటున్నారు. ఎండకాలంలో వర్షాకాలం తలపించేలా ఉరుములు, మెరుపులతో భారీ వర్షం పడటంతో రైతులకు తీవ్ర నష్టం వాటి ల్లింది. అలాగే పలు గ్రామాల్లో పాక్షికంగా ఇళ్లు ధ్వంసమయ్యాయి. రెవెన్యూ, వ్యవసాయ అధికారులు సర్వే చేసి రైతులను ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

## జగిత్యాల ఖిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం



### జిల్లా అదనపు కలెక్టర్ మందా మకరంద్

జగిత్యాల మార్చి19 (మనం న్యూస్): జగిత్యాల ఖిల్లా'ను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు సమాలోచనలు చేస్తున్న ట్లు జిల్లా స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ మందా మకరంద్ చెప్పారు.జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాష ఆదేశాల మేరకు స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ మందా మకరంద్ తో మున్సిపల్, అటవీ, పురావస్తు శాఖ, సమాచార అధికా రులతో కలిసి ఆదివారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఖిల్లా ప్రత్యేకత స్థానికులు, అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఖిల్లా లోని ముఖ్య ప్రదేశాలు, వాటి ప్రస్తుత పరిస్థితిని పరిశీలిం చారు .పురావస్తు శాఖ నిబంధన మేరకు పర్యాటకుల ఆకర్షిం చేలా ఎట్లా అభివృద్ధి చేయాలో అనే అంశాల పై అధికారులతో చర్చించారు.

జగిత్యాల కోటను మరింత అభివృద్ధి చేసేందుకు పర్యాటక శాఖ, మున్సిపల్, పురావస్తు శాఖ ఇతర ప్రభుత్వ శాఖల సహకారం, సమన్వయంతో సమగ్ర ప్రాజెక్ట్ నివేదిక సిద్ధం చేసి అనుమతి కోసం ప్రభుత్వానికి పంపించనున్నట్లు తెలిపారు. పర్యటనలో జిల్లా అదనపు కలెక్టర్ వెంట స్థానిక ప్రజాప్రతిని ధులు, అధికారులు ఉన్నారు.

## నగరంలో ఘనంగా పోచమ్మ భోనాలు

### పోచమ్మ భోనం ఎత్తిన నగర మేయర్ సునీల్ రావు



కరీంనగర్, మార్చి19( మనంన్యూస్): నగరంలో అంబేడ్కర్ యువజన సంఘం ఆద్వర్యంలో పోచమ్మ భోనాలు ఘనంగా నిర్వహించారు.. నగ రంలోని కట్టరాంపూర్ నుండి డప్పు చప్పుల్ల మద్య మహిళలు భోనాలు ఎత్తుకొని కోతి రాంపూర్ పోచమ్మ దేవాలయం వరకు పెద్ద ఎత్తున ర్యాలీతో వెళ్లారు. నగర మేయర్ సునీల్ రావు ముఖ్య అతిథిగా హాజరై కార్పోరేటర్లు ఆకుల నర్మదా నర్సయ్య, మర్రి భావన సతీష్ తో కలిసి భోనమెత్తుకొని పోచమ్మ భోనాలను ప్రారంభించారు. అనంతరం పోచమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కలు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షులు కన్నం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నవీన్ కుటుంబానికి రు.50 లక్షలు పరిహారం చెల్లించాలి

### సిట్టింగ్ జడ్జి ఆధ్వర్యంలో విచారణ చేపట్టాలి

### ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి




రాజన్న సిరిసిల్ల, మార్చి19(మనం న్యూస్): ఉపాధి కరువై నిరాశతో బలవన్మరణానికి పాల్పడిన నవీన్ కుటుంబ సభ్యులను పట్టబద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూసిరిసిల్ల పట్టణానికి చెందిన నవీన్ ఉద్యోగం లభించక నిరాశ నిస్ప హతోనే బలవన్మరణానికి పాల్పడ్డాడని అన్నారు.నవీన్ గ్రూప్ 1 ఇతర పోటీ పరీక్షలు దరఖాస్తు చేయనప్పటికీ, ప్రైవేట్ రంగంలో ఉపాధి లభించి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు. నవీన్ కుటుంబాన్ని ఆదుకుంటామని మంత్రి కేటీఆర్ చెప్పడం సంతోషకరమని, హామీలు మాటలకే పరిమితం కాకుండా నవీన్ కుటుంబానికి రు.50 లక్షల రూపాయలు పరిహారంగా చెల్లించాలని ఆయన కోరారు. సిరిసిల్ల నియోజకవర్గంలోని ప్రతి నిరుద్యోగికి ప్రైవేట్ రంగంలో ఉపాధి కల్పించాల్సిన బాధ్యత మంత్రి కేటీఆర్ దేనని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో నెలకొల్పుతున్న పరిశ్రమల్లో ఉపాధి లభిస్తుందని, ప్రభుత్వం వివిధ రకాల రాయితీలు కల్పిస్తుంది. రాష్ట్రంలోని పరిశ్రమలన్నీ మంత్రి కేటీఆర్ అధీనంలోనే పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. తెలంగాణలో ప్రైవేటు రంగంలోని ఉద్యోగాల్లో కనీసం 50 శాతం అయినా స్థానికులకు కేటాయించెలా చట్టం చేయాలన్నారు.టిపిస్పిఎస్సి పేపర్ లీకేజీ తో లక్షలాదిమంది నిరుద్యోగ యువకుల్లో నిరాశ నెలకొంది అన్నారు.పేపర్ లీకేజీ కేవలం మీద వ్యక్తులకు సంబంధించిన అంశం అని, ప్రభుత్వానికి ఏం సంబంధం అంటూ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు చేయడం విడ్డూరమన్నారు.పేపర్ లీకేజీపై మాకేం బాధ్యత లేదు అంటున్న మంత్రి కేటీఆర్ మరి ఎవరి బాధ్యత చెప్పాలన్నారు.టీఎస్పిఎస్సి స్వతంత్ర రాజ్యాంగ సంస్థ అంటూ, ప్రభు త్వానికి అజమాయిషీ లేనప్పుడు సీఎం కేసీఆర్ ఏ విధంగా సమీక్షించారని నిలదీశారు.పేపర్ లీకేజీపై వాస్తవాలు వెలిగి తీసేందుకు సిట్టింగ్ జడ్జి ఆధ్వర్యంలో విచారణ చేపట్టాలని అన్నారు.నిరుద్యోగ భృతి ఇస్తామని నాలుగేళ్లు గడుస్తున్నాయన్నారు.నిరుద్యోగ యువతకు ఇకనైనా ఏప్రిల్ నుండి నిరుద్యోగ భతి ఇవ్వాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు.

# కేసీఆర్, కేటీఆర్‌ల దిష్టిబొమ్మలు దహనం



గంభీరావుపేట, మార్చి19( మనం న్యూస్)గ్రూప్1 పేపర్ లీకేజ్ నిరసిస్తూ మండల కాంగ్రెస్ నాయకులు ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ ల దిష్టిబొమ్మలను ఆదివారం గంభీరావుపేట మండల కేంద్రంలో దహనం చేశారు. పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి పిలుపుమేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హమీద్ ద్ ఆధ్వర్యంలో దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. ఈ సంధర్బంగా నాయకులు మాట్లాడుతూగ్రూప్1 పేపర్ లీకేజీకి నూటికి నూరు శాతం ప్రభుత్వ యొక్క వైఫల్యమే అని ఇందుకు నైతిక బాధ్యత వహిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ , ఐటి శాఖ మంత్రి కేటీఆర్ లు తక్షణం తమ పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన విద్యార్థులు , నిరుద్యోగులు తెలంగాణ వస్తే మన ఉద్యోగాలు మనకు వస్తాయని ఆశించి ఆనాడు ఉద్యమం చేయడం జరిగిందని అన్నారు. నేడు విద్యార్థుల ఆత్మ బలిదానాలు చేసుకోవడం విచారకరమన్నారు. పేపర్ లీకేజీ కి కారణమైన నిందితులను వెంటనే శిక్షించి సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇట్టి కార్యక్రమంలో ఎంపిటిసి పరుశరాములు సీనియర్ కాంగ్రెస్ నాయకులు లచ్చయ్య ప్రభాకర్ విటల్ గౌడ్ నుశ్రాతుల వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు సత్యం కిషన్ గౌడ్ మేడ భాస్కర్ జోగు సురేష్ సంజీవరెడ్డి పాపా గారి రాజు ఓరుగంటి నర్సింలు యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గంగి స్వామి యూత్ నాయకులు ఎగదండి ప్రసాద్ రావు తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టం జరిగిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి

### వెంటనే ఫసల్ బీమా యోజన అమలుచేయాలి

### బీజేపీ నాయకురాలు డా.భోగశ్రావణి డిమాండ్



జగిత్యాల మార్చి 19 (మనం న్యూస్): జగిత్యాల మండలం మోతే గ్రామంలో గత రెండురోజులుగా కురిసిన భారీ వర్షాల కారణంగా నష్టపోయిన రైతు సంగ భూమయ్య మొక్కజొన్న పంట నష్టం జరగగా వారితో కలిసి రాలిపోయిన పంటలను బీజేపీ నాయకురాలు బోగ శ్రావణి పరిశీలించారు.ఈ సందర్భంగా బోగశ్రావణి మట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వెంటనే నష్టపోయిన రైతులను ఆదుకోవాలన్నారు. నష్టపోయిన ప్రతి ఎకరానికి 50 వేల నష్టపరిహారం అందజేసి రాష్ట్రంలో ఫసల్ బీమా యోజన అమలుపరచాలని డిమాండ్ చేశారు .సంబంధిత అధికారులు పంటనష్టం అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక అందజేసి రైతులకు న్యాయం చేయాలని బీజేపీ పార్టీ తరుపున డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం జగిత్యాల అర్బన్ మండల అధ్యక్షుడు గడ్డం రాంరెడ్డి, అర్బన్ మండల యువ మోర్చా అధ్యక్షులు బొల్లం అజయ్,కిసాన్ మోర్చా రూరల్ మండల అధ్యక్షులు పెంట హరీష్, మోతే గ్రామ బీజేపీ నాయకులు సునీత్ పటేల్,దానపునేని నితిన్, ఆరుముళ్ల అజయ్ బీజేపీ నాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలకు నేలకొరిగిన మొక్కజొన్న



శంకరపట్నం మార్చి19( మనం న్యూస్): గత మూడు రోజులుగా కురుస్తున్న అకాల భారీ వర్షాలకు శంకరపట్నం లోని పలు గ్రామాల్లో మొక్కజొన్నలు నేలకొరిగాయి.పలు ప్రాంతాలలో ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల నష్టపోయిన రైతుల నష్టపరిహారం చెల్లించాలని రైతులు కోరుకుంటున్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ సిబ్బంది పంట నష్టాలను అంచనా వేస్తూ ఆదివారం పరిశీలించారు. తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెలమ రాజిరెడ్డి మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన రైతులకు ఎకరానికి 50వేల రూపాయలు ,మొక్కజొన్నకు ఎకరానికి 40 వేల రూపాయలు, కూరగాయలకు ఎకరానికి 60 వేల రూపాయలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రైతులు వర్షం వల్ల నష్టపోయిన రైతుల వ్యవసాయ భూముల వివరాలు క్షేత్రస్థాయిలో అధికారులు పరిశీలించి సమగ్ర సర్వే చేసి వెంటనే ప్రభుత్వానికి పంపించి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇప్పించాలని ఆయన డిమాండ్ చేశారు.



## నల్లగొండ దేవాలయ భూములను కాపాడండి

### అఖిలపక్ష పార్టీల నాయకుల డిమాండ్

తిమ్మాపూర్, మార్చి 20(మనం న్యూస్): కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం నల్లగొండ గ్రామపంచాయతీ పరిధి లోని సుమారు 2.25 ఎకరా ల భూమిలో 0.25 గుంటల భూమి ఇతరుల పేరిట పట్టా, కబ్జాకు గురైందని ఆరోపిస్తూ ఆదివారం నల్లగొండలోని శ్రీ సీతారామ లక్ష్మీనరసింహ స్వామి ఆలయ ఆవరణ పరిధిలో అఖిలపక్ష పార్టీల నాయ కుల ఆధ్వర్యంలో గ్రామస్తులతో కలిసి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో తిమ్మాపూర్ మండ లంలోని బిజెపి, కాంగ్రెస్, వివిధ రాజకీయ పార్టీ నాయకులతో పాటు నల్లగొండ, బాలయ్యపల్లి, మక్తపల్లి గ్రామాల ప్రజలు పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా నల్లగొండ గ్రామ మాజీ సర్పంచ్ దన్నమనేని నర్సింగారావు మాట్లాడుతూ గత 70 సంవత్సరాలుగా నల్లగొండ లక్ష్మీనృసింహస్వామి దేవస్థాన పరిధిలో కొనసాగుతున్న అంగడి భూములు రెవెన్యూ రికార్డుల్లో పశువుల అంగడి భూములుగా నమోదై ఉన్నాయని అన్నారు. ఇట్టి భూములు అన్యా క్రాంతం కావద్దని గతంలో ఎన్నోసార్లు స్థానిక తాహశీల్దార్, ఆర్డీవో, కలెక్టర్ లకు వినతి పత్రాలు ఇచ్చా మని తెలిపారు. విచారణ జరిపి ఆలయ భూములు, పశువుల అంగడికి సంబందించిన భూములుగా నమోదు చేయి స్తామని హామీలు ఇచ్చి కాలయాపన చేసి, చివరికి ఇట్టి భూములను వేరే వ్యక్తులకు పట్టా మార్పిడి చేయడం చాలా దారుణమని అన్నారు. రెవెన్యూ పరంగా పశువుల అంగడి భూములని నమోదు కాబడి ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన ధరణి పథకం ద్వారా ఇతర వ్యక్తుల పేర్ల మీద నమోదు కావడానికి సహకరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మార్క మొండయ్య గౌడ్, పోలంపల్లి ఎంపీటీసి బండారి రమేష్, నల్లగొండ ఉప సర్పంచ్ కవ్వంపల్లి తిరుపతి, మార్క కనకయ్య, బిజెపి జిల్లా నాయకులు తమ్మిశెట్టి మల్లయ్య, మావురపు సంపత్, తాళ్లపల్లి రాజు గౌడ్, మండల ఉపాధ్యక్షులు మార్క హరికృష్ణ గౌడ్, పబ్బ తిరుపతి, కొండపర్తి సాగర్, కాంగ్రెస్ నాయకులు రోడ్డ సాగర్, మార్క నరసయ్య, గాండ్ల అంజయ్య, గ్రామస్తులు గాండ్ల శ్రీనివాస్, దుంబాల లవన్, జింక ప్రభాకర్, రమేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా లో విద్వేష పూరిత పోస్టులు, ఫోటోలు మార్ఫింగ్ చేస్తే కఠిన చర్యలు

### జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్



జగిత్యాల ప్రతినిధి, మార్చి 19(మనం న్యూస్): అసభ్యకర పదజాలంతో సోషల్ మీడియాలో పోస్టులు పెట్టటం,విద్వేషపూరితంగా సందేశాల్ని వ్యాప్తి చేయటం,ఫోటోల్ని మార్ఫింగ్ చేసే ఉదంతాలపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తెలిపారు.సోషల్ మీడియాలో అసత్యాల్ని వ్యాప్తి చేసే వారి పై కేసుల్ని నమోదు చేయటంతో పాటు వేగవంతంగా శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. కొందరు ఇతర దేశాలలో ఉంటూ సోషల్ మీడియాలో ఏం చేసినా తమకేం కాదన్న ధీమాతో సోషల్ మీడియాలో విద్వేషపూరిత పోస్టులు పెడుతున్నారని, అలాంటి వారిపైనా కేసులు నమోదు చేసి లుక్అవుట్ నోటీసులు జారీ చేయొచ్చన్నారు. ప్రజా భద్రత ,లాఅండ్ ఆర్డర్ సమస్యలు తలెత్తకుండా ప్రజలు శాంతి యుత జీవనం గడిపేలా చూడడంజగిత్యాల జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యం అన్నారు .

## డాక్టర్ రాధా కిషన్‌కు జాతీయ పురస్కారం

### 23న పురస్కారం అందుకోనున్న డాక్టర్ రాధా కిషన్



సిరిసిల్ల టౌన్,మార్చి19( మనంన్యూస్): రాజన్న సిరిసిల్ల పూర్వ డీఈవో డాక్టర్ రాధా కిషన్ జాతీయ ఇన్నోవేషన్ అవార్డుకు ఎంపిక య్యారు. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ప్లానింగ్ అండ్ అడ్మినిస్ట్రేషన్ (నీపా) ఈ అవార్డును అందజేయనుంది. రాజన్న సిరిసిల్ల డీఈవోగా ఉన్న కాలంలో సీఎస్ఆర్ నిధులతోపాఠశాలలను అభివృద్ధి చేయడం,మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యతనివ్వడంతో రాధాకిషన్ కు బెస్ట్ అడ్మినిస్ట్రేటర్ అవార్డుకు ఎంపికయ్యారు.ఈ అవార్డుల కోసం జాతీయస్థాయిలో ఎన్నో నామినేషన్లు వచ్చిన డీఈవో డాక్టర్ రాధా కిషన్ కృషి అత్యంత ప్రభావి తంగా నిలిచింది.డాక్టర్ రాధా కృష్ణ తో పాటుమేడ్చల్–మల్కాజిగిరి డీఈవో విజయకుమారి కూడ ఈ అవార్డుకు ఎంపిక అయ్యారు.ఈ నెల 23న ఢిల్లీలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ చేతుల మీదుగా అవార్డులు అందుకోనున్నారు.

## మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం



రాజన్న సిరిసిల్ల, మార్చి19 (మనం న్యూస్): టీఎస్పీఎస్సీ ప్రశ్న పత్రాల లికేజీని నిరసిస్తూ సిరిసిల్ల పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ తో పాటు నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ వైఫల్యం వల్లే అమాయకులైన విద్యార్థులు ప్రాణాలు బలి తీసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. టీఎస్పీఎస్సీ నిర్వాకం వల్ల విద్యార్థుల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారిందని అన్నారు. లీకేజీకి బాధ్యులైన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ అసమర్థత వల్లే ఇలాంటి పరిణామాలు జరుగుతున్నాయని చేతకాని ప్రభుత్వం తక్షణ గద్దె దిగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కాముని వనిత, సిసెల్ జిల్లా అధ్యక్షులు ఆకునూరి బాలరాజు, బ్లాక్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు సూరదేవరాజు, సత్యనారాయణ గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు చిందం శ్రీనివాస్, రెడ్డి మల్ల భాను, తడగొండ బాలకృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవా కార్యక్రమాలు చేయడం

# ప్రతి ఒక్కరి బాధ్యత




ఇల్లంతకుంట, మార్చి19( మనం న్యూస్ )మండలంలోని బూజునూరు సీతం పేట గ్రామాలలోఎన్ఎస్ఎస్ విద్యార్థులు చేపట్టిన సామాజిక సేవ కార్యక్రమంతో గ్రామీణులను చైతన్యపరచాలని చాణిక్య డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ డబ్బెట విజయ- రవీందర్ పిలుపునిచ్చారు. ఆదివారం బూజునూరు సీతంపేట గ్రామాలలో చాణక్య డిగ్రీ కళాశాలఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శీతకాల శిబిరాలను ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన బూజునూరు సర్పంచ్ సరిగోముల అరుణ సదానందం హాజరై మాట్లాడుతూ ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు క్రమశిక్షణతో శిబిరాల్లో పాల్గొనాలని సామాజిక కార్యక్రమాల ద్వారా ప్రజలను చైతన్య పరచాలని సూచించారు. సీతంపేట సర్పంచ్ s వెంకటస్వామి మాట్లడుతూ విద్యార్థులు తరగతి గదికే పరిమితం కాకుండా గ్రామీణ ప్రాంతాలలో సేవలు అందించే కార్యక్రమం పాల్గొనడం హర్షణీయం గ్రామీణ వాసులకు పారిశుధ్యం ప్రాధాన్యత, వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు, మూఢనమ్మక మూఢనమ్మకాలపై అవగాహన కార్యక్రమం వాటి నిర్మూలన పలు అంశాలపై ప్రజలను చైతన్య పరచాలని పేర్కొన్నారు. అంతేకాకుండా విద్యార్థులు అనంతరం ప్రభుత్వ పాఠశాల ఆవరణలో శ్రమధానం కార్యక్రమం చేసి పరిసరాలను శుభ్రం చేశారు . శిబిరాల నిర్వహణ వల్ల విద్యార్థుల్లో నాయకత్వ లక్షణంతో పాటు వ్యక్తిత్వ వికాసం, సమాజంపై అవగాహన పెరుగుతుందని కళాశాల డైరెక్టర్లు ప్రభాకర్, శ్రీనివాస్ పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో బుజునూరు సర్పంచ్ సరిగమ్ముల అరుణ - సదానందం, సీతంపేట సర్పంచ్ , వెంకటస్వామి, వార్డు సభ్యులు, కళాశాల కరస్పాండెంట్ దుద్దెట- విజయ రవీందర్, డైరెక్టర్లు 8. ప్రభాకర్, శ్రీనివాస్ ,విజేందర్ , శివ, కళాశాల ప్రిన్సిపాల్ డైరెక్టర్, చిరంజీవి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అఫీసర్ సాయిక్రిష్ణ, అధ్యాపక బృందం, వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఘనంగా పోచమ్మ బోనాల వేడుకలు



తిమ్మాపూర్, మార్చి 20 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం అల్గునూర్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో ఆదివారం పోచ మ్మ బోనాల వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీ వెంకటేశ్వర కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్, పోచమ్మ దేవాలయ కమిటీ నిర్వాహకుల ఆధ్వర్యంలో కాలనీలోని భక్తులు పలు ప్రాంతాల మీదుగా దప్పుచప్పుల్లు, ఒగ్గుడోలు దరువులు, బైండ్ల వాయి ద్యాలతో ఇంటికో బోనంతో మహిళలు, ఇంటిల్లి పాది బయలు దేరి పోచమ్మ దేవాలయంకు చేరుకొని అమ్మవారికి బోనాలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం నైవేద్యం సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. ఈ బోనాల వేడుకల్లో కాలనీలోని మహిళలు, పెద్దలు, చిన్నారులు పెద్ద ఎత్తున పాల్గొ న్నారు.

## నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంత్రి కెటీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం



కరీంనగర్,మార్చి19( మనం న్యూస్): నగరంలోని ఇందిరా చౌక్ వద్ద నగర కాంగ్రెస్ ఆద్వర్యంలో టీఎస్ పిఎస్సీ ప్రశ్నా పత్రాల లీకేజీకి నిరసనగా మంత్రి కెటీఆర్ దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ లక్షల మంది నిరుద్యోగులు ఎంతో ఆశతో వేలాది రూపాయలు కోచింగ్ సెంటర్లకు వెచ్చించి పుస్తకాలు కొనుక్కొని పరీక్షలకు సన్నద్ధమైతే బిఆర్ఎస్, బిజెపి నాయకులు ప్రశ్న పత్రాల లీకేజికి కారణం నువ్వంటే నువ్వని యువతను అయోమయానికి గురిచేస్తూ ఆత్మస్థైర్యం దెబ్బతీస్తున్నారని అన్నారు. ప్రతి దానికి గొప్పలు చెప్పుకొనే కేటీఆర్ లీకేజి వ్యవహారంలో తప్పుకునే ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు. దోషులను గుర్తించి శిక్షించాలని, నిరుద్యోగులకు భారోసా కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గుండాటీ శ్రీనివాస్ రెడ్డి, శ్రవణ్ నాయక్, సయ్యద్ అఖిల్, లింగంపల్లి బాబు, ఖంరొద్దిన్, గడ్డం విలాస్ రెడ్డి, జీడీ రమేష్, పోరండ్ల రమేష్, ఎండి చాంద్, షేక్ శేహెన్న, మేకల నర్సయ్య,షబానా మహమ్మద్, ముక్క భాస్కర్,ధన్నా సింగ్, మల్కల కవిత, జ్యోతి, నాగుల సతీష్, వంగల విద్యా సాగర్, కుంబాల రాజ్ కుమార్, కీర్తి కుమార్, జాఫర్,నదిం,సర్వర్ ఖాన్,మహమ్మద్ భారీ, లింగమూర్తి, సోహెల్, ఇమామ్, గోపాల్ రెడ్డి, ఆజ్మత్, హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టాన్ని పరిశీలించిన నాయకులు



గంభీరావుపేట ,మార్చి19( మనం న్యూస్): గంభీరావుపేట మండలంలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వడ గళ్ళ వర్షానికి నష్టం జరిగిన పంట పొలాలను మండలానికి చెందిన పలువురు నాయకులు ఆదివారం పరిశీలించారు . మండల పరిధిలోని మల్లు పల్లి రాజేశ్వరరావు నగర్ కాలనీ గోరంటాల మల్లారెడ్డిపేట తదితర గ్రామాల్లో పొట్ట దశకు వచ్చిన పంట పొలాలకు తీవ్రంగా నష్టం వాటిల్లింది. అదే విధంగా పలు గ్రామాల్లో చేతికి వచ్చిన మామిడి కాయలు వడగండ్ల వర్షానికి నేలరాలాయి. వడగండ్ల వర్షానికి నష్టపోయిన పంట పొలాలను బి ఆర్ఎస్ నాయకులు పరిశీలించారు. పరిశీలించిన వారిలో జెడ్పిటిసి కొమిరిశెట్టి విజయ. సెస్ డైరెక్టర్ గౌరనేని నారాయణరావు. సముద్రం లింగాపురం సర్పంచ్ మోతే రాజిరెడ్డి, మండల బి ఆర్ఎస్ అధ్యక్షులు పాపగారి వెంకట స్వామి గౌడ్, నాయకులు వంగ సురేందర్ రెడ్డి, కొమిరిశెట్టి లక్ష్మణ్, జంగంపల్లి శేఖర్ గౌడ్, పిట్ల బాబు లతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## పూర్తిస్థాయి బిజెపి పట్టణ కార్యవర్గం ఏర్పాటు

రాజన్న సిరిసిల్ల, మార్చి 19, (మనం న్యూస్): సిరిసిల్ల పట్టణ భారతీయ జనతా పార్టీ కార్యవర్గాన్ని పూర్తిస్థాయిలో ప్రకటించడం జరిగిందని పట్టణ అధ్యక్షులు నాగుల శ్రీనివాస్ ఆదివారం తెలిపారు.ప్రధాన కార్యదర్శిగా కొండ నరేష్, ఉపాధ్యక్షులుగా ఎనగంటి నరేష్, కోశాధికారిగా ఆదిపెళ్లి శ్రీనివాస్ గౌడ్,అధికార ప్రతినిధిగా చొప్పదండి శ్రీనివాస్,ఓబిసి మోర్చా అధ్యక్షులుగా కోడం శ్రీనివాస్, కిషన్ మోర్చా అధ్యక్షులుగావిగాధ మైసయ్య, సుంకరి బాలకష్ణ, ఎస్సి సెల్ మొగిలి రాజు, మైనార్టీ సెల్ అధ్యక్షులుగా ఎండి హైమద్ కార్యవర్గ సభ్యులుగా రచ్చ రాహుల్ బండి రాజు, నాయని కిరణ్, మహేశుని అనిల్, పిస్కా వెంకటేశం, ఎనగందుల గణేష్, అల్లే బాల్ రాజు, సూరం వినయ్, తిప్పవరం శ్రీధర్, శ్రీరామ్, రాజమౌళి, గోశిక రాజు, కాసర్ల సాయి, కృష్ణలను నియమించినట్లు తెలిపారు.

## ఘనంగా పోచమ్మ బోనాల పండుగ



ఇల్లందకుంట, మార్చి19( మనం న్యూస్): మండలంలోని శ్రీరాములపల్లి గ్రామంలో ఆరెకుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాల పండుగను కుల బాంధవులందరూ కలిసి బోనాలు నెత్తిన వెతుకుని మేళతాళాలతో డప్పు సన్నాయిలతో ఊరేగింపుగా వెళ్లి గుడి వద్ద బోనాలు సమర్పించుకున్నారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో పిల్లాపాపలతో చల్లంగా ఉండాలని దేవతను ప్రార్థించి బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గారంపల్లి శ్రీనివాస్, అసాల లక్ష్మయ్య, ఇంగ్లే సంతాజీ ,ఎర్రబాటి సుమన్, గారం పెల్లి సుధాకర్, కుల పెద్దలు ,కులస్తులు అందరూ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న పంటను పరిశీలించిన ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి



ఇల్లందకుంట, మార్చి19( మనం న్యూస్)మండలంలో పలు గ్రామాల్లో మొక్కజొన్న పంట పడిపోగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి పర్యటించి పంట వివరాలను ఏవో రజితను అడిగి తెలుసుకున్నారు. మండలంలో 16వందల ఎకరాల్లో మొక్కజొన్న పంట నేలకొరిగిందని తెలిపారు. శ్రీరాములపల్లి గ్రామంలో మొక్కజొన్న పూర్తిగా నేలకు ఒరగడంతో రైతులు తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేశారు. కలెక్టర్ తో మాట్లాడి ప్రభుత్వం నుండి పరిహారం అందిస్తానని ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు. తన వెంట మండల ఎంపీపీ సరిగోముల పావని వెంకటేష్ ,గ్రామ సర్పంచ్ మొగిలి, ఉపసర్పంచ్ రవికుమార్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు మోటపోతుల ఐలయ్య, ఇల్లందకుంట ఎంపీటీసీ దంసాని విజయకుమార్, భోగంపాడు ఎంపీటీసీ సంజీవరెడ్డి, రామస్వామి ,ప్రజాప్రతినిధులు, వ్యవసాయ విస్తరణ అధికారి తిరుపతి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కెసిఆర్, కేటీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం



ఇల్లందకుంట;మార్చి19( మనం న్యూస్): ప్రశ్నపత్రాల లీకేజి వ్యవహారం పై నిరుపేద విద్యార్థుల జీవితలతో చలగాటం ఆడుతున్న ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీతారామచంద్రస్వామి చౌరస్తాలో కెసిఆర్, కేటీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుడెపు ఓదెలు,మర్రి వీరారెడ్డి,గడ్డి శ్రీనివాస్,జిల్లాల జెలెందర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ నాయకులు మారపల్లి వంశీ,పెద్ది శివ, గుండారపు సాయి కుమార్, దంసాని రమేష్, జిలెల సందీప్ రెడ్డి, ఎన్ ఎస్ యు ఐ నాయకులు చతల్ల మధు,హరీష్,రౌతు రాజు తదితరులు పాల్గొన్నారు.

# కోతుల దాడులతో ఇబ్బందులు

## ఈ లైట్ వాడితే కోతుల బెడద దూరం

చిగురుమామిడి, మార్చి 19,(మనం న్యూస్) :వనం వీడి జనారణ్యంలో వానరాల రాకతో ప్రజలు సతమతమవుతున్నారు. చిన్న, పెద్ద అనే తేడా లేకుండా దాడులకు పాల్పడుతూ... ఇళ్లలోకి చొరబడి తినుబండారాలను నాశనం చేస్తుండటంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. కోతుల బెడద నుంచి తప్పించుకునేందుకు చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామానికి చెందిన శ్రీమూర్తి శ్రీనివాస్ అనే ఆదర్శ రైతు ఈ లైట్ వాడుతూ కోతుల బెడద నుంచి ప్రజలను, కాలనీవాసులను రక్షిస్తున్నాడు. ఈ లైట్ వాడితే కోతుల బెడద నుంచి విముక్తి కలగనుంది.

వానరల అలజడి...

ఒకప్పుడు వానరాలను చూడాలంటే పార్కులకో లేక అడవులకు వెళ్లే చూసే పరిస్థితులు ఉండేవి. కానీ వానరాలు అడవులను విడిచి జనారణ్యంలోకి ప్రవేశించి నానా హైరనా సృష్టిస్తున్నాయి. స్కూల్, కళాశాలలకు వెళ్లే విద్యార్థులను, ఉద్యోగులను, వివిధ పనుల నిమిత్తం వెళ్లే వారిని, వ్యవసాయ పనులకు వెళ్లే రైతులను, వృద్ధులను విచక్షణ రహితంగా దాడులకు పాల్పడుతున్నాయి. వానరాల సమస్యను పరిష్కరించాలంటూ గ్రామస్థులు అధికారులకు, ప్రజాప్రతినిధులకు మొర పెట్టుకుంటున్నారు.

మంకీ ఫుడ్ కోర్టుల ఏర్పాటు...

గ్రామాల్లో వానరాల సమస్యను పరిష్కరించేందుకు ప్రజాప్రతినిధులు, అదికారులు ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ స్థలాల్లో మంకీ ఫుడ్ కోర్టులను ఏర్పాటు చేశారు. మంకీ ఫుడ్ కోర్టులను ఏర్పాటు చేసినప్పటికి ఫలితం కనిపించడం లేదు. ఇళ్లలోకి చోరబడుతూ తినుబండారాలను లాక్కెళ్తున్నాయి. అంతేకాకుండా రోడ్ల పక్కన చిరు వ్యాపారులు చేసుకునే పండ్ల, కూరగాయాల వ్యాపారులు వానరాల బెడదతో ఇబ్బందులకు లోనవుతున్నారు.



ఈ లైట్ కోతుల బెడదకు చెక్...

ఈ లైట్‌ను వెలుగును కోతుల చూపిస్తే అక్కడి నుంచి పరుగులు పెడుతున్నాయి. ఈ లైట్ క్రాంతి చూసిన వెంటనే వానరాల గుంపు పరుగులు పెడుతుండటంతో కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. శ్రీమూర్తి రైతు ఉపయోగిస్తున్న లైట్ మాదిరిగానే తము కూడా లైట్‌ను కొనుగోలు చేసి కోతుల బెడద నుంచి రక్షించుకుంటామని వారు పేర్కొంటున్నారు. కానీ ఈ లైట్‌ను ఎట్టి పరిస్థితుల్లో చిన్న పిల్లల ఉపయోగించకూడదని, ఈ వెలుగును కంటిపై పడితే కంటి సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని శ్రీమూర్తి పేర్కొంటున్నారు.






## అకాల వర్షం అపార నష్టం

### నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ఓ రైతు డిమాండ్



జమ్మికుంటరూరల్, మార్చి19( మనం న్యూస్): జమ్మికుంట మండలం మడిపల్లి లో గత నాలుగు రోజులు గా కురుస్తున్న అకాల వర్షాల మూలంగా మొక్క జొన్న, వరి రైతుల పరిస్థితి దీన స్థితి గా మారింది, విపరీతంగా కురిసిన గాలి దుమారంతో కూడిన వర్షం మూలంగా నోటికాడికి వచ్చిన మొక్కజొన్న పంట నేల మట్టం కావటం వల్ల జమ్మికుంట మండలం లోని మడిపల్లి గ్రామానికి చెందిన రైతు చెన్నవేన అశోక్, ఆరు ఎకరాల్లో మొక్కజొన్న పంట సాగు చేయగా అందులో నాలుగు ఎకరాల పంట శనివారం రాత్రి కురిసిన వర్షం మూలంగా నేల మట్టమయ్యింది, దాదాపు మూడులక్షల పంట నష్టం జరిగిందని రైతు వాపోయాడు, ఇది ఒక్క అశోక్ పరిస్థితి కాదు రైతులందరి పరిస్థితి ఇదేవిదంగా వుందని పంట నష్ట పోయిన రైతు లకు జరిగిన పంట నష్టం ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వాన్ని వేడుకున్నారు.

## ఆపదలో ఆదుకున్న ఆపద్బాంధవుడు కొలుముల

### తక్షణమే 10 వేల ఆర్థిక సాయం



దర్మారం, మార్చి19( మనంన్యూస్): పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం మేడారం గ్రామనికి చెందిన వేల్పుల అనిత మల్లేష్ దంపతుల కుమారుడు శ్రీషాన్ తేజ క్షీణించడంతో హైదరాబాద్ ఆస్పత్రికి తీసుకెళ్లగా పెద్ద మొత్తంలో డబ్బు ఖర్చు అయిందని తల్లిదండ్రులు కొలుముల దామోదర్ యాదవ్ కి ఫోన్ ద్వారా సమాచారం తెలుపగా అతను తక్షణమే స్పందించి తాత్కాలికంగా తన వంతు సహాయంగా ఆదివారం 10 వేల రూపాయలను ఫౌండేషన్ సభ్యులు వేల్పుల నాగరాజు, జేల్ల సంపత్‌ద్వారా వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో మేడారం గ్రామ యాదవ సంఘం అధ్యక్షులు ఆవుల రాజేశం, వార్డు సభ్యులు ఆవుల రాజన్న,దారవేణి అంజిమాజి, సొసైటీ అధ్యక్షులు వేల్పుల మల్లేశ్, పుర్ర గంగన్న, వేల్పుల రాజయ్య, పుర్ర రాజన్న, సంధినేని కుమార్, ఆవుల కుమార్ ,పురుషోత్తం, అభిషేక్, సందనేని శ్రీకాంత్, మారం కొమురయ్య ,తదితరులు పాల్గొన్నారు

## గాయత్రి డిగ్రీ,ఫీజీ కళాశాల విద్యార్థులు

### ఎన్.ఎస్.ఎస్ ప్రత్యేక శిబిరం




పెద్దపల్లి, మార్చి 19(మనం ప్రతి నిధి): గాయత్రి డిగ్రీ మరియు ఫీజీ కళాశాల విద్యార్థులు ఎన్.ఎస్.ఎస్ మండలంలోని రాఘవాపూర్ గ్రామంలో ప్రత్యేక శిబిరాన్ని నిర్వహించారు. ఆరవ రోజులో భాగంగా గ్రామంలో సర్వేతో పాటు పల్లె ప్రగతి వనమును సందర్శించి అక్కడ ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించారు. అలాగే గ్రామ పంచాయతీ హరితహారం నర్సరీలో ఉన్న మొక్కలను పరిశీలించారు. ఈకార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం అధికారి ఎం.ఏ.సమద్, ఉపాధ్యాయుడు రాజు, మరియు ఎన్.ఎస్.ఎస్ వాలంటరీస్ పాల్గొన్నారు.

## నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న బీఆర్ఎస్ ప్రభుత్వం



చిగురుమామిడి, మార్చి 19,(మనం న్యూస్) : నిరుద్యోగుల జీవితాలతో బీఆర్ఎస్ ప్రభుత్వం చెలగాటం ఆడుతుందని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. టీఎస్‌పీఎస్సీ బోర్డులో పేపర్ లీకేజికి మంత్రి కేటీఆర్ బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలంటూ టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ నిధులు, నిళ్లు, నియామకాలతో నినాదంతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉద్యోగాలను కల్పించడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఉద్యోగ నోటిఫికేషన్లు ఇచ్చినట్టే ఇచ్చి... పరీక్షలు రాయించి... పేపర్ లీకేజిలకు పాల్పడం ఏమిటాని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలోని పెద్దల సహకారంతో పేపర్ల లీకేజి జరిగిందని ఆరోపించారు. పేపర్ లీకేజిల మూలంగా ఉద్యోగాల కోసం సన్నద్ధమవుతున్న యువతకు ప్రభుత్వం ఏం సమాధానం చెబుతందని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని తెలిపారు. ఈ నిరసనలో జిల్లా ప్రధాన కార్యదర్శి చిటుమల్ల రవీందర్,జిల్లా అదికార ప్రతినిధి దాసరి ప్రవీన్‌కుమార్‌నేత, మైనార్టీ సెల్ అధ్యక్షుడు షాబుద్దీన్, నాయకులు పూల లచ్చిరెడ్డి, ఆయా గ్రామ శాఖాధ్యక్షులు వంగ కనకయ్య, పోలు శ్రీనివాసు, బాలకృష్ణమాచారి, పూదరి వేణు, కాటం రత్నాకర్‌రెడ్డి, వడియాల సుధాకర్‌రెడ్డి, షాబుద్దీన్, బోయిన వేణు, తేలు వెంకన్న, రెడ్డి యాదగిరి, వడియాల సంపత్‌రెడ్డి, ముసుకుల ప్రభాకర్‌రెడ్డి, ఖాతా తిరుపతి, నాయకులు, తదితరులు ఉన్నారు.

## టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీకి నిరసనగా కాంగ్రెస్ పార్టీ ధర్నా



పెద్దపల్లి, మార్చి 19(మనం ప్రతినిధి): టీఎస్‌పీఎస్‌సీ ప్రశ్నాపత్రాలు లీకేజ్‌కు నిరసనగా టీపీసీసీ ఆదేశాల మేరకు పెద్దపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నాచేపట్టారు. అనంతరం ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. టీఎస్‌పీఎస్‌సీ చైర్మన్ మరియు తెలంగాణ రాష్ట్ర సీఎం కేసీఆర్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల నాయకులు కడార్ల శ్రీనివాస్, భూతగడ్డ సంపత్, తాడూరి శ్రీమాన్, తూముల సుభాష్‌రావు,శ్రీనివాస్,కొమ్ము శ్రీనివాస్, కట్కూరి సుధాకర్‌రెడ్డి, ఆరె సంతోష్, ఎండీ సర్వర్ పాషా, గంగుల వెంకటేశ్, గన్నామనేని తిరుపతిరావు, బొడ్డుపల్లి తిరుపతి, తూముల మహేష్, ఎంచర్ల తిరుమలేష్, బొంకూరి నర్సయ్య, జడల రాజు, శ్రీనివాస్, సదయ్య, మిట్టపల్లి శ్రీకాంత్, కొలిపాక శ్రావణ్, మునుపటి రవి, నల్లా సురేష్, గట్టయ్య, అంగడి కుమార్, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# వడగళ్ల వానతో భారీపంట నష్టం

**కంటతడిపెడుతున్న రైతులు**

**ఆపన్నహస్తం కోసం ఎదురుచూపులు**

**అధికారులు స్పందించి సహాయకచర్యలు చేపట్టాలి**

వీణవంక-మార్చి19(మనం న్యూస్): మండలంలో శనివారం సాయంత్రం కురిసిన వడగళ్ల వానతో రైతులకు భారీ నష్టం సంభవించింది. ఈదురు గాలులకు మొక్కజొన్నపంటలు నామరూపాలు లేకుండా పోయాయి. అలాగే చల్లూరు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో కరెంట్ తీగలపై తాటిచెట్టుకొమ్మలు పడడం వల్ల అనేక గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. హిమ్మత్‌నగర్, కొండపాక గ్రామాలలో వడగళ్ల వర్షం తీవ్రతకు ఇంటి పై కప్పులుగా ఉన్న సిమెంట్ రేకులు పగిలి ఇండ్లలోకి నీరు చేరింది. సుమారు





300గ్రాములు మేర బరువు ఉన్న వడగళ్లు పడడంతో ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. రాళ్లవానకు పలువురికి గాయాలు అయ్యాయి. పలు గ్రామాలలో కొందరి ఇండ్లు నేలమట్టమయ్యాయి. అనేక చోట్ల చెట్లు విరిగిపడ్డాయి. వరిపొలాలు వానదెబ్బకు చేతికి రాకుండా పోయాయి. ఆలస్యంగా వరి నాట్లు వేసిన రైతులు వర్షం వల్ల పంటకు రాబోయే తెగుళ్ల గూర్చి ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే వరి పంటకు ఆశించిన మొగిపురుగును అంతం చేయడానికి ఎకరానికి 4వేల రూపాయలు పురుగుమందుల కోసం ఖర్చు చేశామని రైతులు వాపోయారు. కురిసిన వడగళ్లవానకు ఇంటి ఆరుబయట పెట్టిన కారు ల అద్దాలు పగిలిపోయాయి. దాదాపు మండలంలో అన్ని గ్రామాలలోని రైతులకు పంట నష్టం వాటిల్లింది. రెవెన్యూ, వ్యవసాయశాఖ అధికారులు సకాలంలో స్పందించి ఆస్తి, పంట నష్టాన్ని అంచనా వేసి నష్టపోయిన రైతులకు పరిహారం అందేలా చూడాలని మండల ప్రజలు కోరారు.



## ఘనంగా పోచమ్మతల్లి కొలుపు



పెద్దపల్లి, మార్చి 19(మనం ప్రతినిధి): మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో పోచమ్మతల్లి కొలుపు వేడుకలు శనివారం రాత్రి నుండి ఆదివారం వరకు ఘనంగా నిర్వహించారు. గ్రామ దేవతలను ఊరేగించి పట్నంలో ప్రతిష్టింపచేశారు. గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేసి ప్రజలు భక్తి శ్రద్దలతో మ్రొక్కులు చెల్లించుకున్నారు. అప్పన్నపేట గ్రామానికి చెందిన పంబాల పూజారులు పిడుగు మల్లిఖార్జున్ బృందం వివిధ పూజా కార్యక్రమాలు నిర్వహించి, పోచమ్మ కథను ఆలపించారు. పెద్ద సంఖ్యలో గ్రామస్తులు కదిలివచ్చి అమ్మవార్లను దర్శించుకున్నారు. గ్రామ సర్పంచ్ గాండ్ల మల్లేశం, ఉప సర్పంచ్ ఓదెల రాజు, వార్డు కో ఆప్షన్ సభ్యులు, కుల సంఘాల పెద్దలు, గ్రామస్థులు పాల్గొన్నారు. టీఆర్ఎస్ నాయకులు నల్ల మనోహర్‌రెడ్డి, బీఎస్పీ పెద్దపల్లి అసెంబ్లీ ఇంచార్జీ దాసరి ఉష పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

## అకాల వర్షాలు- అపారనష్టం

### మృత్యువాత పడ్డ గొర్రెలు,మేకలు



తిమ్మాపూర్, మార్చి 20 (మనం న్యూస్): తెలంగాణ వ్యాప్తంగా వాతావరణ మార్పులు ఉపరితల ద్రోణి, అల్పపీడనంతో గత రెండు రోజులుగా అకాల వడగళ్ల వానలు, భారీ వర్షాలతో వరి, మొక్కజొన్న, కూరగాయ పంటలు, పండ్ల తోటలు పూర్తిగా దెబ్బ తిన్నాయి. శనివారం కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని పలు గ్రామాల్లో సంభవించిన అకాల వర్షాలు, వడ గండ్ల రాళ్ల వానలతో వరి పంటలు నేలకోరుగగా, మొక్కజొన్న పంటలు దెబ్బతిన్నవి, కూరగాయల పంటలకు కూడా నష్టం వాటిల్లింది. పిడుగు పాటుతో పలు గ్రామాల్లో పశువులు, గొర్రెలు, మేకలు మృత్యువాత పడ్డాయి. కల్లాల వద్ద ఆరబోసిన మొక్కజొన్న కంకులు వర్షం దాటికి పూర్తిగా తడిసి కొట్టుకు పోయాయి. నుస్తులాపూర్ గ్రామంలో రాళ్ల వానలు, పిడుగుపాటుతో దాదాపు30 గొర్లు మృత్యువాత పడ్డాయి. సుమారు మూడు రూ. లక్షల వరకు నష్టం వాటిల్లగా, వెంటనే ప్రభుత్వం తమను ఆదుకోవాలని రైతులు, గొర్రెల కాపర్లు వేడుకుంటున్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



వీణవంక-మార్చి19(మనం న్యూస్): మండల కేంద్రానికి చెందిన 108 వాహన డ్రైవర్ గులామ్ రిజ్వాన్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. ఆదివారం యూప్ టివి అధినేత పాడి ఉదయ్‌నందన్‌రెడ్డి పదివేల రూపాయలు మృతుని కుటుంబసభ్యులకు అందజేశారు. అనంతరం ఇటీవల ప్రమాదంలో గాయపడిన ఎండి.అఫ్రోజ్ ను ఆయన పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి దాసారపు ప్రభాకర్, మాజీ సర్పంచ్ చిన్నాల ఐలయ్య యాదవ్, మండల కో ఆప్షన్ సభ్యులు అబ్దుల్ హమీద్, మజర్, కరీం, సుభాని, సమ్మిరెడ్డి, వెన్నంపల్లి నారాయణ, ప్రభాకర్, తాళ్ళపల్లి కుమారస్వామి, లోకేష్, చిట్టి తదితరులు పాల్గొన్నారు.

## కౌశిక్‌రెడ్డికి ఘన స్వాగతం పలికిన పార్టీ శ్రేణులు



వీణవంక-మార్చి19(మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి మొట్టమొదటి సారిగా హుజురాబాద్ నియోజకవర్గానికి ఆదివారం విచ్చేయగా మండలంలోని బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు ,కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున ఆయనకు ఘన స్వాగతంపలికారు.

## దెబ్బతిన్న పంటలను పరిశీలించిన వ్యవసాయశాఖ అధికారులు



వీణవంక-మార్చి 19(మనం న్యూస్): మండలంలోని హిమ్మత్‌నగర్ ,కొండపాక గ్రామాలలో గత మూడు రోజులుగా కురిసిన వడగళ్లవానకు,ఈదురుగాలులకు నష్టపోయిన వ్యవసాయ క్షేత్రాలను ఆదివారం మండల వ్యవసాయ అధికారి సందర్శించి దెబ్బతిన్న పంటలను పరిశీలించినట్లు ఆయా గ్రామాల ఎంపిటిసి నల్ల మమత తిరుపతిరెడ్డి తెలిపారు.ఈ గ్రామాలలో జరిగిన పంట నష్టాన్ని గూర్చి నివేదిక తయారు చేసి ఉన్నతాధికారులకు పంపిస్తామని అధికారి చెప్పడం జరిగిందని అన్నారు. వడగళ్లవానకు ఇంత దారుణమైన పంటనష్టం గతంలో ఎన్నడు చూడలేదని కొండపాక గ్రామ ఉపసర్పంచ్ రామగుండం రాజ్‌కుమార్ అన్నారు.

## బాధితుడికి ఆర్థిక సహాయం అందజేసిన ఈటల



వీణవంక-మార్చి19(మనం న్యూస్): మండలంలోని పలు గ్రామాలలో బిజేపి హుజురాబాద్ నియోజకవర్గ కన్వీనర్ మాడ గౌతమ్‌రెడ్డి ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పంటలను ఆదివారం పరిశీలించారు. బ్రాహ్మణపల్లి గ్రామంలో గాజుల పోచయ్య ఇంటి మీద ఈదురుగా లులకు చెట్టు విరిగిపడి ఇల్లు పూర్తిగా కూలిపోయింది. గౌతమ్‌రెడ్డి బాదితుడు పోచయ్య ఇంటికి వెళ్లి వాళ్ల పరిస్థితిని తెలుసుకొని హుజురాబాద్ నియోజకవర్గ శాసనసభ సభ్యులు ఈటల రాజేందర్‌కు విషయం తెలుపగా స్పందించిన ఈటల వెంటనే తనవంతు సహాయంగా ఐదువేల రూపాయలను గౌతమ్‌రెడ్డి ద్వారా బాధితకుటుంబానికి అందజేశారు. అనంతరం గౌతమ్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం రైతులను ఆదుకోవాలని ఒక రైతు సుమారుగా 60వేల రూపాయలకు మేర పెట్టుబడి పెట్టారని, ఈ అకాలవర్షాలతో పంట పూర్తిగా నేలమట్టమైందని కన్నీరు పెడుతున్నారని వారిని వెంటనే ఆదుకోవాలని అన్నారు. రెవెన్యూ, వ్యవసాయశాఖ అధికారులు గ్రామాల్లో జరిగిన ఆస్తి,పంట నష్టం వివరాలను నమోదు చేసి ప్రభుత్వానికి నివేదిక అందజేసి సకాలంలో రైతులకు పంటనష్టపరిహారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు రామిడి ఆదిరెడ్డి, నాయకులు మడుగూరి సమ్మిరెడ్డి, సంధి.సురేందర్‌రెడ్డి, బొంగోని సదానందంగౌడ్, మారంతిరుపతిరెడ్డి, గ్రామ సర్పంచ్ గాజుల ప్రసన్న,గాజుల సమ్మయ్య, వెంకటేష్, మాడ విజేందర్‌రెడ్డి, లకోట వెంకన్న, మద్దుల ప్రశాంత్,మోర్తాల రఘువరణ్, రాజు, కోమల్‌రెడ్డి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

### సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి



కరీంనగర్ కలెక్టరేట్, మార్చి 19 (మనంన్యూస్)గత రెండు రోజులుగా కరీంనగర్ జిల్లాలో పలు మండలాల్లో కురిసిన అకాల వర్షాల మూలంగా నష్టపోయిన రైతాంగాన్ని అన్ని విధాలా ఆదుకోవాలని సిపిఎం పార్టీ కరీంనగర్ జిల్లా కార్యదర్శి మీలుకూరి వాసుదేవరెడ్డి డిమాండ్ చేశారు.ఆదివారం రోజున ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. శుక్ర ,శనివారాల్లో జిల్లాలో జమ్మికుంట, హుజురాబాద్, వీణవంక, గంగాధర, రామడుగు, శంకరపట్నం, మానకొండూరు, కొత్తపల్లి, కరీంనగర్ రూరల్ తదితర మండలాల్లో వడగళ్ల వానతో కూడిన అకాల వర్షం మూలంగా పెద్ద ఎత్తున పంటలు దెబ్బతిన్నాయని ముఖ్యంగా మొక్కజొన్న ,వరి, కూరగాయల పంటలు దెబ్బతిన్నాయన్నారు. క్షేత్రస్థాయిలో వ్యవసాయ అధికారులు సర్వే నిర్వహించి నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఆరుగాలం కష్టించి పనిచేసి పంట చేతికొచ్చే ముందర ప్రకృతి వైపరీత్యాలతో పెద్ద ఎత్తున రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారన్నారు. నష్టపోయిన రైతాంగానికి వరికి ఎకరానికి 40 వేలు, మొక్కజొన్నకు ఎకరానికి 30వేలు, కూరగాయలకు ఎకరానికి 60వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించాలని వాసుదేవ రెడ్డి డిమాండ్ చేశారు.

# భట్రాజు సంఘం బలోపేతానికి కృషి చేయాలి

### ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు కేసిపెద్ది రామరాజు

కొమ్రంభీంఆసిఫాబాద్ ,మార్చి 19 (మనంన్యూస్): భట్రాజు సంఘ బలోపేతానికి సంఘ సభ్యులు కృషి చేయాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా భట్రాజు సంఘం అధ్యక్షులు కేసిపెద్ది రామరాజు అన్నారు . ఆదివారం ఆసిఫాబాద్ పట్టణంలో కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా భట్రాజు సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నికల పరిశీలకులు తుమికి శంకర్ రాజు తో కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. భట్రాజ్ సంఘం జిల్లా అధ్యక్షులుగా ఎ.జగన్నాథ రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎ. కృష్ణంరాజు, కోశాధికారిగా ఎస్ . శ్రీనివాస్ రాజు, గౌరవ అధ్యక్షులుగా బి.ప్రసాద్ రాజు, ఉపాధ్యక్షులుగా టి.మధుసూదన్ రాజు, సంయుక్త కార్యదర్శిగాఎ. నరేందర్ రాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎస్ .సత్యనారాయణ రాజు , ముఖ్య సలహాదారులుగా టి. శ్రీహరి రాజు, కార్యవర్గ సభ్యులుగా ఎన్ సుధాకర్ రాజు, ఎస్ శ్రీనివాస్ రాజు, ఈ రామరాజు ,టి వంశీ రాజు, బి రాజ్ మొగిలి రాజు, యువజన విభాగం జిల్లా అధ్యక్షులుగా టి సాయి ప్రసాద్ రాజు, ప్రధాన కార్యదర్శిగా ఎస్ రేవంత్ రాజు, ఉపాధ్యక్షులుగా ఎన్ .శశిధర్ రాజు ,సంయుక్త కార్యదర్శిగా ఈ. సాయిరాజు, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలిగా ఎస్ .రమాదేవి, ప్రధాన కార్యదర్శిరాలుగా ఏ .వీనా దేవి, ఉపాధ్యక్షురాలు గా ఎస్ శైలజ, ఈ లక్ష్మి, సంయుక్త కార్యదర్శి రాలుగా ఎన్ స్వర్ణలత , కోశాధికారిగా టి. సరోజ, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎన్ . అభినయశ్రీ, కార్యవర్గ సభ్యులుగా ఏ. పూజ,



ఎస్. నాగాంజలి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకున్న కార్యవర్గ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా భట్రాజు సంఘం కార్యవర్గ సభ్యులు శ్రీధర్ రాజు, చంద్రశేఖర్ రాజులు పాల్గొన్నారు.

మనం
జనం కోసం... అక్షర యజ్ఞం...
తెలుగు దినపత్రిక

## కావలెను

'మనం' తెలుగు దినపత్రికకు ఈ దిగువ పేర్కొన్న సర్కిల్స్ పరిధిలో విలేకరులుగా పనిచేసేందుకు ఉత్సాహవంతులు కావలెను. చక్కటి రాత, తెలుగుభాషపై పట్టు ఉండి ఆసక్తి గల వారి నుంచి దరఖాస్తులు కోరబడుతున్నవి.

**కావలసిన ప్రాంతాలు :**

**కరీంనగర్ జిల్లా :** కరీంనగర్ క్రైమ్, గంగాధర, గన్నేరువరం, మానకొండూర్ రూరల్.

**జగిత్యాల జిల్లా :** జగిత్యాల టౌన్, జగిత్యాల రూరల్, ఎడ్యూకేషన్, దరూర్ క్యాంపు, మేడిపల్లి, ఇబ్రహీంపట్నం, కథలాపూర్, సారంగాపూర్, గొల్లపల్లి, మల్యాల, ఎండపల్లి,

**రాజన్న సిరిసిల్ల జిల్లా :** సిరిసిల్ల క్రైమ్, సిరిసిల్ల ఆర్.సి., రుద్రంగి, చందుర్తి, వేములవాడ టౌన్, వేములవాడ రూరల్, వేములవాడ ఆర్.సి., ముస్తాబాద్.

**పెద్దపల్లి జిల్లా :** పెద్దపల్లి / ఆర్.సి., టౌన్, రూరల్, రామగుండం, కోల్‌సిటి, జూలపల్లి, ఓదెల, పాలకుర్తి, అంతర్గాం, 8ఇన్ క్లైయిన్ కాలని, బసంత్‌నగర్.

మనం
జనం కోసం... అక్షర యజ్ఞం...
తెలుగు దినపత్రిక

ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యాలయం
ఇ.నెం. 1-6-169, మమత థియేటర్ ప్రక్కన,
కలెక్టరేట్ రోడ్, భగత్‌నగర్, కరీంనగర్.

**కె. తిరుపతి రెడ్డి**
బ్యూరో ఇంచార్జ్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా
సెల్ : 83339 98076